**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU


We Urge Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol): 5 సంచిక (Issue): 144, పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం (Thu), 09-11-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# దృష్టిలోపంతోనే పేదలు చంద్రబాబుకు కనిపించలేదు-కన్నబాబు

- స్కీమ్‌ల పేరిట చంద్రబాబు స్కామ్
- చంద్రబాబుకు ఆరోగ్యరీత్యా బెయిల్ వచ్చింది
- చంద్రబాబు హయాంలో వ్యవసాయ రంగం 27వ స్థానంలో ఉండేది
- సీఎం వైయస్ జగన్ హయాంలో వ్యవసాయ రంగం నంబర్1 స్థానంలో ఉంది
- చంద్రబాబుకు, వైయస్ జగన్ ఎలాంటి పోలిక లేదు

కాకినాడ: చంద్రబాబుకు దృష్టిలోపం ఎప్పటి నుంచో ఉంది..ఆ దృష్టిలోపంతోనే రాష్ట్రంలో పేదలు ఆయనకు కనిపించలేదని మాజీ మంత్రి కన్నబాబు విమర్శించారు. స్కీమ్‌ల పేరుతో చంద్రబాబు అంతా దోచేశారని మండిపడ్డారు. చంద్రబాబును కక్షపూరితంగా అరెస్టు చేయలేదని స్పష్టం చేశారు. చద్రబాబు మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వెల్లడించారు. పక్కా ఆధారాలతోనే చంద్రబాబు జైలుకు వెళ్లారు.

చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకాన్ని సీఎం వైయస్ జగన్ నిలబెట్టుకున్నారని తెలిపారు. పేదలకు పెత్తందార్లకు మధ్య యుద్ధం అని మా నాయకులు వైయస్ జగన్ చెప్పారు. బుధవారం కన్నబాబు మీడియాతో మాట్లాడారు.

రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తారా అని ప్రశ్నించిన పెద్ద మనుషులు ఇప్పుడు మేమొస్తే గ్యారంటీ అంటున్నారు. ష్యూరిటీ అంటున్నారు. అసలు చంద్రబాబుకే గ్యారంటీ లేదు. అలాంటి మీరు వచ్చి ఎవరికి గ్యారంటీ ఇస్తారని ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధానాలను ఏ మేరకు అమలు చేశారో దమ్ముంటే జనాలకు చెప్పాలని సవాలు విసిరారు. ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ తయారయ్యారు. ఎన్నిసార్లు మీరు అబద్ధాలు చెబితే అన్ని సార్లు జనం నమ్మడానికి సిద్ధంగా లేరు.

నిన్న టీడీపీ నేతలు గవర్నర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారట. గవర్నర్‌కు కూడా టీడీపీ నేతలు అబద్ధాలు చెబుతున్నారు. మాపై వేలాది కేసులు నమోదు చేశారని గవర్నర్‌కు చెబుతున్నారు. ఒకడేమో ఈఎస్ఐ స్కామ్ చేసి మందుల పేరుతో టెండర్లు పిలవకుండా లెటర్‌హెడ్‌తో పనులు కేటాయించి వందల కోట్లు లాగించాడు. అలాంటి నాయకుడిని అరెస్టు చేయకూడదట. మద్యానికి బానిసై కుటుంబాలు నాశనమవుతున్నాయని మేం బాధపడుతున్నాం. మద్యం అలవాటు మాన్పించాలని వైయస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అనుకుంటుంటే..తాగడానికి మద్యం దొరకడం లేదని టీడీపీ నేతలు బాధపడుతున్నారు. అదీ వాళ్లు చేసే నిర్వాకం. మాట్లాడితే ఇసుక ఇసుక అంటున్నారు. దొంగ ఇసుక రవాణాలో శ్రీకాళహస్తి వద్ద ఒక లారీలో ఇసుకను తీసుకెళ్లే క్రమంలో రాత్రిపూట ఇసుక లారీని ఫుట్‌పాత్‌పైకి ఎక్కించి 17 మందిని పొట్టనపెట్టుకున్నారు. ముమ్మిడివరం గ్రామంలో ఇసుక దోపిడీని అడ్డుకున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ యువత మీద ఎఫ్ఐఆర్ వేసి కేసులు కట్టి జైలుకు పంపించారు. చేసిందంతా వారు చేసి ఎదుటివారిపై బురద జల్లుతుంటారు. ఈ బురదను ఎదుటి వ్యక్తులు రోజు కడుక్కుంటుండాలి.

ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు తలసరి ఆదాయం 17వ స్థానంలో ఉండేవాళ్లం. ఇవాళ 9వ స్థానంలోకి వచ్చింది. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు 34,108 మాత్రమే. మన ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం వైయస్ జగన్ ఇచ్చిన ఉద్యోగాలు 4.93 లక్షలు. కోవిడ్‌లో చనిపోతే కనీసం ఆరు నెలలు తిరుగకుండానే కారుణ్య నియామకాలు చేపట్టాం. ఆర్‌టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి శాశ్వత ఉద్యోగాలు ఇచ్చాం. మా ప్రభుత్వంలో ప్రతీ దాంట్లో పారదర్శకత ఉంది. టీడీపీ నేతలు దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో ఏపీలో వ్యవసాయ రంగం 27వ స్థానంలో ఉంది. కింది నుంచి మొదటిది. పై నుంచి చివరి స్థానంలో ఏపీ ఉండేది. మా ప్రభుత్వం వచ్చాక వ్యవసాయ రంగం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. సీఎం వైయస్ జగన్ వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారు. రైతు భరోసా కేంద్రాలు, ఉచిత పంటల బీమా ఇలా వేల కోట్లు ఇచ్చారు. పరిశ్రమలు రావడం లేదని టీడీపీ నేతలు మాట్లాడుతున్నారు. చంద్రబాబు హయాంలో పరిశ్రమల వృద్ధి రేటు చూస్తే..దేశంలో ఏపీ 22వ స్థానంలో ఉండేది. కానీ ఎల్లోమీడియాలో మాత్రం 2వ స్థానం అన్నట్లుగా అప్పట్లో బిల్డప్ ఇచ్చేవారు. ఇవాళ జగనన్న ప్రభుత్వంలో పరిశ్రమల స్థాపన, వృద్ధిరేటులో 3వ స్థానంలో ఏపీ ఉంది. ఏ రకంగా చూసినా ఆంధ్రప్రదేశ్ అగ్రగామీగా ముందుకు వెళ్తుంటే ..ఇదేదో రౌడీ రాజ్యం అంటున్నారు. ఇంకేవేవో అబద్ధాలు చెబుతున్నారు. చంద్రబాబు తప్పు చేస్తే కూడా జైల్‌లో వేయకూడదట. ఆయన జైల్‌లో ఉంటే పెద్ద డ్రామా..బాబుకు కళ్లు కనిపించడం లేదని, ఆపరేషన్ చేయించుకునేందుకు బెయిల్ ఇచ్చారు. ఆరోగ్యం బాగోలేదంటే సానుభూతితో బెయిల్ ఇచ్చారు. కానీ వాళ్లు బయటకు వచ్చి బెయిల్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబుకు దృష్టిలోపం ఉందని ఇప్పుడు తెలిసి ఆపరేషన్ చేయించుకున్నారు. చంద్రబాబుకు దృష్టిలోపం ఇప్పుడు వచ్చింది కాదు..ఎప్పటి నుంచో ఉంది. అందుకే ఆయన అధికారంలో ఉన్నప్పుడు పేదల పక్షాన చూడలేకపోయారు. రాష్ట్ర అభివృద్ధిని చూడలేకపోతున్నారు. ఈ రాష్ట్ర సంక్షేమం చంద్రబాబుకు కనిపించడం లేదు. దృష్టిలోపం ఉండబట్టే ఆయన ఇచ్చిన మేనిఫెస్టోను ఆయనే చదవలేకపోయారు. ఆయన దృష్టిలోపాన్ని కనిపెట్టే 2019లో టీడీపీకి అలాంటి తీర్పు ఇచ్చారు. బాధాకరమైన విషయం ఏంటంటే..సొంత కొడుకే మా నాన్నకు ఆ జబ్బు ఉంది..ఈ రోగం ఉందని రోడ్డెక్కి చంద్రబాబును అపఖ్యాతిపాలు చేస్తున్నారు.

సమర్ధవంతమైన నాయకుడికి సమర్ధవంతమైన కొడుకు ఉంటారు. అలాంటి వ్యక్తే వైయస్ జగన్ మోహన్ రెడ్డి. అదే రివర్స్‌లో చూస్తే అవతల వైపు ఎవరు కనిపిస్తారో గమనించాలి. చంద్రబాబుకు, వైయస్ జగన్‌కు పోలికే లేదు. నక్కజిత్తుల రాజకీయం చేసే చంద్రబాబుకు నేరుగా నా దారి రహదారి..చెబితే చేస్తా అంటూ మాట నిలబెట్టుకుంటున్న వైయస్ జగన్‌కు ఉన్న తేడాను జనం అర్థం చేసుకున్నారు. ఈ విషయాలను ప్రజలకు వివరించేందుకు ఏపీకి వైయస్ జగనే ఎందుకు కావాలనే కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త, ప్రతి నాయకుడు ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని మాజీ మంత్రి కన్నబాబు పిలుపునిచ్చారు.

టీడీపీ, జనసేన పొత్తులు 2011 నుంచి చూస్తున్నాం. వైయస్ జగన్ మోహన్ రెడ్డిది బలమైన నాయకత్వం కాబట్టే బలహీనులంతా కలిసి పొత్తులో వస్తున్నారు. ఒక్కోసారి ఒక్కొక్కరితో పొత్తు పెట్టుకుంటున్న చరిత్ర చంద్రబాబుది.

వైయస్ జగన్ ఒంటరిగా పోటీ చేస్తున్నారు. ప్రజల కష్టాలు కళ్లారా చూసి వారిని ఆదుకుంటున్న చరిత్ర వైయస్ జగన్‌ది. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తుంటే కోర్టుకు వెళ్లి అడ్డుకుంటున్నాడు. చంద్రబాబు జర్నలిస్టులకు స్థలాలు ఇచ్చిన చరిత్ర ఉందా?. జర్నలిస్టుల్లో వైయస్ జగన్ కళంకారీలను చూశాడు కాబట్టే ఇవాళ ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు. మధ్య తరగతి, దిగువ మధ్య తరగతికి చెందిన జర్నలిస్టుల పక్షాన నిలిచిన వైయస్ జగన్..చంద్రబాబు మాత్రం పత్రికా యాజమాన్యాల తరఫున నిలబడ్డారు.

ఇదే పేదలకు, పెత్తందార్లకు మధ్య యుద్ధమంటే..పెద్ద పత్రికల యాజమాన్యాలకు వాళ్ల ప్రింటింగ్ ప్రెస్‌లు పెట్టుకోవడానికి చంద్రబాబు స్థలాలు ఇస్తే..చిన్న పత్రికల్లో సైతం పని చేస్తున్న జర్నలిస్టులకు సీఎం వైయస్ జగన్ ఇళ్ల స్థలాలు ఇస్తున్నారు. చంద్రబాబు పెత్తందార్లకు సపోర్టు చేస్తే..సీఎం వైయస్ జగన్ పేదల పక్షాన ఉంటున్నారు. అందుకే చంద్రబాబు కడుపు మంట, ఏడుపుగొట్టు రాజకీయాలు చేస్తున్నారని కన్నబాబు మండిపడ్డారు.

# జీవన ప్రమాణాల పెంపే ధ్యేయం ధ్యేయం

- రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు
- శ్రీకూర్మంలో గడప గడపకూ మన ప్రభుత్వం
- పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం.

శ్రీకాకుళం: పౌరుల జీవన ప్రమాణాల పెంపే ధ్యేయం అని రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకూర్మంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 25 లక్షల రూపాయలతో నిర్మించిన సచివాలయం టైప్ – 2 భవనం ప్రారంభించారు. నాడు – నేడు ప్రణాళికలో భాగంగా పొందర వీధి లో,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 16 లక్షల రూపాయలతో నిర్మించిన భవనం ప్రారంభించి, నిర్వాహకులకు శుభాకాంక్ష లు అందించారు. అలానే ఇక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు సంబంధించి 51 లక్షల రూపాయలతో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించి సంబంధిత వర్గాలకు అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గడప గడపకూ మన ప్రభుత్వం అన్న కార్యక్రమాన్ని 17 నెలలుగా నిర్వహిస్తున్నాం. ఇప్పుడు గార మండలంలో ముగింపు..కార్యక్రమం జరుగుతోంది. ఇవాళ పాలనలో గొప్ప గొప్ప మార్పులు చేశాము..ఆ మార్పు లతో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయా ? లేదా ? ఇంకా వారికి ఏయే అవసరాలు ఉన్నాయి అన్నవి తెలుసుకునేందు కు ప్రాధాన్యం ఇస్తున్నాం.ఇవాళ ప్రభుత్వం,ప్రభుత్వంలో విధులు నిర్వర్తించే అధికారులు, వైయస్ఆర్‌సీపీ నేతలు కలిసి పని చేస్తూ,ఈ గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా మీతో మమేకం అవుతున్నాం. చాలా చిత్తశుద్ధితో 17 నెలలు ఈ కార్యక్రమం చేపట్టాం. అందరు అధికారులూ చాలా సమర్థవతంగా పని చేశారు. అనుబంధ అధికారులు కూడా బాగా పనిచేశారు.

వీరితోపాటే సచివాల యం సిబ్బంది,వలంటీర్లు కూడా చక్కగా పనిచేసి సత్ఫలితాలు తీసుకు వచ్చేందుకు కృషి చేశారు. గడప గడపకూ..నిర్వహణలో భాగంగా గడిచిన 17 నెలలలో మనం ఇంటింటికీ వెళ్ళినప్పుడు సమాజంలో వచ్చిన మార్పును చూశాం. అది నాలుగున్నరేళ్లలో వచ్చిన మార్పు. 75 ఏళ్ల స్వాతంత్ర లో ఏ రాజకీయం పార్టీ అధికారంలోకి వచ్చినా..ఆ పార్టీ గుప్పెట్లోనే అధికారం ఉండేది. సంబంధిత వ్యవహారం నడిచేది. బలహీనులు ఎప్పుడూ వెనుక వెనుకనే ఉండే వాళ్ళు. తాము ఎన్నుకున్న పాలనలో బితుకుబితుకుమంటూ బతికేవారిలో ఇవాళ ఓ ధైర్యం వచ్చింది. వైయస్ఆర్‌సీపీ పాలనలో మార్పు వచ్చింది. దేశంలో అందరూ హాయిగా జీవించాలి అన్నది రాజ్యాంగం నిర్దేశిస్తోంది.

రాజ్యాంగం కల్పించిన హక్కులను వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం మీకు క్రమం తప్పక అందిస్తోంది. జీవన ప్రమాణాలు పెంపొందిస్తోంది. ఇప్పటికీ ఇల్లు లేని నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చాం. నాలుగున్నరేళ్లలో గ్రామాల్లో ఉండే స్కూల్స్, గ్రామ సచివాలయం బిల్డింగ్స్, వెల్నెస్ సెంటర్స్,రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఇవన్నీ అభివృద్ధి కాదా .. అని నేను విపక్షాలను అడుగుతున్నాను. ఇవన్నీ ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఉపయోగం కాదా.. ? అని నేను వారిని అడుగుతున్నాను. గత ప్రభుత్వాల హయాంలో పనిచేసిన వారెవ్వరూ ఇవి చేయలేదు కనుకనే..వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం వీటిని చేస్తోంది. మరో 20 ఏళ్ళు జగన్ ముఖ్య మంత్రిగా ఉంటే అన్ని వ్యవస్థలు బాగుపడతాయి.

నీరూ – చెట్టు..పేరుతో చెరువుల అభివృద్ధి అంటూ బ్రోకర్స్ ని తయారు చేసింది నాటి ప్రభుత్వం. సంబంధిత ప్రజల డబ్బును తమ వారికి లబ్ధి చేకూరే విధంగా, సంబంధిత పెద్దల జేబుల్లో నింపేందుకే ప్రాధాన్యం ఇచ్చారు. కానీ ఇవాళ మన ప్రభుత్వం అలా కాదు. వై.ఎస్.జగన్ హయాంలో నడుస్తున్న ప్రభుత్వం ఇవాళ విద్యకు వైద్యానికి సమున్నత ప్రాధాన్యం ఇస్తోంది. విద్యలో సమూ ల మార్పులు చేశాం. ఏటా జగనన్న కానుక పేరిట బుక్స్, షూస్, బెల్ట్, యూనిఫాం,బెల్ట్..తో పాటు 12 రకాల వస్తువులను అం దించాం.

డిజిటల్ క్లాస్ రూమ్ ను ఏర్పాటు చేశాం. మంచి ఫర్నిచర్ ను అందించాం. అలానే తమ పిల్లలను బడికి పంపే తల్లులకు ఆర్థికంగా భారం కాకుండా ఉండేందుకు అమ్మ ఒడి పథకాన్ని వర్తింపజేస్తున్నాం. పిల్లలంతా ప్రపంచంతో పోటీ పడాలి అని ఇంగ్లీష్ మీడియంను తీసుకు వచ్చాం. ఈ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఒక వర్గానికే ఇస్తున్నాం అని చెప్పగలరా.. లేదా..ఫలానా పథకం ఇస్తూ..వైయస్ఆర్‌సీపీనాయకులు జేబులు నింపుకుంటునారు అని చెప్పాగలరా..లేదు..చెప్పలేరు..అవి ఏవీ జరగడం లేదు..

ఆ విధంగా పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ పాలన అందిస్తున్నాం. పరిపాలనలో వికేంద్రీకరణను సచివాలయ వ్యవస్థ ద్వారా తీసుకు వచ్చి, సంబంధిత వర్గాలను విజయవంతంగా నడిపిస్తున్నాం. గ్రామ సచివాలయ వ్యవస్థ వచ్చేక మండల హెడ్ క్వార్టర్స్ కు వెళ్ళే రోజులు లేవు. నాలుగున్నరేళ్లలో రైతుల ఖాతాలో 2 వేల కోట్ల రూపాయలు జమ చేశాం. ఏ ఉద్యమం జరిగింది అని 31 లక్షల మందికి సొంత ఇంటి కల నెరవేరింది.. చెప్పగలరా ? మంచి మనసున్న ముఖ్యమంత్రి గా జగన్ ఉన్నారు కనుకనే ఇది సాధ్యం అయ్యింది.

యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు, రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, ఎంపిపి గొండు రఘురాం, మండల వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు పీస గోపి, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణ, సర్పంచ్ గోరు అనిత, మాజీ ఏఎంసి చైర్మన్ బరాటం నాగేశ్వర రావు, వైస్ ఎంపిపి అంధ వరపు బాల కృష్ణ, వైఎస్సార్సీపీ నేతలు అల్లు లక్ష్మి నారాయణ, కెప్టెన్ ఎఱ్ఱన, యళ్ళ నారాయణ, కొయ్యాన నాగభూషణం, కోట రామారావు, అరవల రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com




# రాజధాని వార్తలు

## సంక్షేమం, అభివృద్ధి !

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి కంటే రికార్డు స్థాయిలో సంక్షేమం చేస్తోందని చెప్పాలి. చాలా మంది అక్షరాస్యులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలు , కొంతమంది ఆర్థికంగా బలహీనంగా ఉన్న అట్టడుగు వర్గాల ప్రజల అభిప్రాయం గా చూడవలసిందే. ఐతే పాఠశాలలకు నాడు నేడు వంటి కొన్ని సంక్షేమ పథకాల విషయంలో ఇది ప్రశంసనీయమ్. అలాగే %ఎంతి% ఆరోగ్య శ్రీ ద్వారా ఆరోగ్య సంరక్షణ స్కీం బావుందని చెప్పవచు. చాలా మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను ఇవ్వడం ద్వారా విద్యను ప్రోత్సహిస్తుంది ప్రభుత్వం. కానీ ఇసుక పాలసీ విషయంలో గత ప్రభుత్వం కంటే ఇసుక లభ్యత ఖరీదు గా ఉంది. దీనిపై ప్రభుత్వ వర్గాలు దృష్టి పెట్టాలి. ఇక మద్యం మాత్రం గత ప్రభుత్వాల కంటే ఖరీదుగా ఉంది.

కులాల సామాజిక ఇంజినీరింగ్ ద్వారా వివిధ వ్యక్తులకు చాలా పోస్టులు ఇవ్వడం వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి ప్లస్‌గా కనిపిస్తోంది. ఉపాధి విషయానికొస్తే రాష్ట్రంలోని 12 లక్షల మందికి పైగా గ్రాడ్యుయేట్లు ప్రతి ఏటా జాబ్ కొరకు ఎదురు చూస్తోన్న పరిస్థితి. హైదరాబాదు లేదా బెంగళూరులో లేదా ఇంకా వేరే రాష్ట్రం లో ఉద్యోగాలను వెదుక్కునే పరిస్థితి ఉంది.ఆంధ్రప్రదేశ్‌లో గత 4 ఏళ్లలో కంపెనీలు రాలేదని యువతో వాపోతోంది.

కానీ ప్రభుత్వమేమో గ్రామ సచివాలయం , వాలంటీర్ ఉద్యోగాల ద్వారా దాదాపు 4 లక్షల ఉద్యోగాలు సృష్టించామని ధీమాగా చెప్తోంది. మరి ఎన్నో సాఫ్ట్వేర్ ఉద్యోగాలకు ఇతర రాష్ట్రాలకు పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం నిరుద్యోగ యువత ఆగ్రహాన్ని చూడాల్సి వస్తుందనేది సత్యం. మొత్తమ్మీద ఏపీ రాష్ట్రంలో అభివృద్ధి కంటే సంక్షేమ కార్యక్రమాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యం ఇస్తుందని ఆశిద్దాం. లేక పాతే ప్రజల అగ్రహాలను ఎదుర్కోవలసిందే . ..

## ఏపీలో ఖాళీస్థానాలకు ఎన్నికలు

**రాజధాని వార్తలు, అమరావతి:**

ఏపీలో ఖాళీ స్థానాలకు ఎన్నికలు జరిపేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్లు విడుదల చేసింది. విశాఖ జడ్పీ వైస్ ఛైర్మన్, 8 మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ), మరో 8 వైస్ ఎంపీపీ, మూడు కో–ఆప్షన్ సభ్యుల ఖాళీ స్థానాలకు ఈ నెల 16న ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ నెల 11లోగా జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులకు సమాచారం అందించి 16న ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ నీలం సాహ్ని కలెక్టర్లను ఆదేశించారు. ప్రత్యక్ష పద్ధతిలో చేతులెత్తే విధానంలో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, ఏలూరు జిల్లా ముసునూరు, ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు, గుంటూరు జిల్లా తెనాలి, గుంటూరు గ్రామీణం, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు, సత్యసాయి జిల్లా రామగిరి, అనంతపురం జిల్లా ఉరవకొండలో ఎంపీపీ స్థానాలకు ఎన్నిక జరగనుంది.

వైస్ ఎంపీపీ స్థానాలైన.. గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా రెంటచింతల, కారెంపూడి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం, అనంతపురం జిల్లా కుందుర్పి, పెదపప్పూరు, వైయస్ఆర్ జిల్లా లింగాల, చిత్తూరు జిల్లా పెనుమూరు, అనంతపురం, తిరుపతి జిల్లాల్లో కంబదూరు, డి.హీరేహాళ్, రేణిగుంట మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుల స్థానాలకు కూడా 16న ఎన్నికలు జరగనున్నాయి.

post your news at
rajadhaivartalu.com

## Rythu Bharosa Kendram (RBK) - Does it really deserve awards ? - Part 8 Special...

It is elevated that extension services are a big hit through RBKs and the reach to farmers is fantastic. As observed in 15 RBKs of Kollipara, there are hardly any footprints of farmers (3 to 4 walk-ins in a day), except for fertilizer shortage times. The situation is such that actual cultivators may not be able to relate them to RBK services. RBK TV Channel which was given hype is having minimal reach. I am told RBK in charges have to visit farmers houses, bring



them on bike to RBK, arrange for tea/snacks to make them view state designated programs.

Other than RBK channel, Polam Badi, Mini kits, subsidized legume crop seeds supply, advise on farmers field problems are few extension activities taken up by RBKs. The farmers outreach as verified from field records is less than 3% and long way to go before claiming success.

As heard from people working on the ground, after RBKs came into existence the extension services intensity came down, as the staff time is mostly spent on e-crop, e-KYC and other record keeping. RBKs have to sweat it out before even claiming an award.

\- BBC

## తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

**రాజధాని వార్తలు, అమరావతి:** ఈశాన్య రుతుపవనాల కారణంగా రానున్న మూడు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హైదరాబాద్ కేంద్రం అధికారులు వెల్లడించారు. నల్గొండ, సూర్యాపేట, నారాయణపేట, మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి, వరంగల్, ములుగు, కొత్తగూడెం, మేడ్చల్–మల్కాజిగిరిలో చెదురుమదురు వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. పగటిపూట ఉ



ష్ణోగ్రతలు 30 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా నమోదయ్యే ఛాన్స్ ఉందని.. రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 22 డిగ్రీల సెల్సియస్‌గా ఉండే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలోని మూసాపేట సర్కిల్ బాలానగర్‌లో 2 సెంటీమటర్ల వర్షపాతం రికార్డు అయింది. మోహదీపట్నం, జూబ్లీచెక్ పోస్ట్, యూసుఫ్‌గూడ, అమీర్ పేట్, పంజాగుట్ట, ఫిల్మ్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అబిడ్స్, కోఠి, దోమలగూడ, హిమాయత్ నగర్, అశోక్ నగర్, ఎల్బీనగర్, మియాపూర్, సింద్రాబాద్, చిక్కడపల్లి, నారాయణగూడతోపాటు తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. భారీ వర్షంతో రోడ్లపైకి వరద నీరు చేరింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది.

ఏపీలో ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్ష ద్వీప్ ప్రాంతాల నుంచి పశ్చిమ బంగాళాఖాతం మధ్య అల్పపీడనం ద్రోణి కొనసాగుతోంది. ఈ ప్రభావంతో దక్షిణ భారతదేశంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు పడతాయంటున్నారు. మూడు రోజులుగా రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం, అన్నమయ్య, చిత్తూరు, శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు.. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలకు అవకాశం ఉంది.

అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, నెల్లూరు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోసర్తు వర్షాలు పడతాయంటున్నారు. వానలతో వాతావరణం చల్లగా మారింది. రైతులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. ఇన్ని రోజులు వర్షాలు లేక పంట ఎండిపోతుందనే భయం ఉ ండేదన్నారు. ఈ వానలతో పరిస్థితి కొంత మారిపోయిందంటున్నారు. అంతేకాదు మొన్నటి వరకు ఎండలతో అల్లాడిపోయిన జనాలకు ఈ వర్షాలు కొంత ఉపశమనం ఇస్తున్నాయి.

## బెంగళూరులో ఉగ్రవాదులు ?

భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడే ఉద్దేశంతో రోహింగ్యా ముస్లింలు బెంగళూరులో తలదాచుకుంటున్నారనే అనుమానంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బెంగళూరులో 10 ప్రాంతాల్లో దాడులు చేసింది. బంగ్లాదేశ్ కు చెందిన కొందరు రోహింగ్యాలు బెంగళూరులో ఉంటూ హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్న నేపథ్యంలో ఈ దాడులు జరిగాయి. నిందితుల్లో కొందరిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది. బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ (సీసీబీ) పోలీసు అధికారులు కూడా ఎన్ఐఏ అధికారుల ఆపరేషన్ కు సహకరించారు. రోహింగ్యా ముస్లింల జాడ కోసం ఎన్ఐఏ అధికారులు సీసీబీ పోలీసు అధికారుల సహకారం తీసుకుంటున్నారు.

## పోటీకి పవన్ ఆచితూచి అడుగులు



జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎన్నికలకు సిద్ధమవుతున్నాడు. వారాహితో ప్రజల్లోకి వెళ్లి సాధక బాధకాలు తెలుసుకుంటున్న జనసేనాని అసెంబ్లీలోకి అడుగు పెట్టడానికి పకడ్బంధీ ప్రణాళికతో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం పొత్తులు కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. అటు పార్టీ పోటీ చేసే స్థానాలపైన సర్వే నివేదికలతో సిద్ధమవుతున్నాడు.

గత ఎన్నికలలో రెండు స్థానాలలో ఓడిపోయిన పవన్ కళ్యాణ్ ఈసారి ఒక చోటనై సరే గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టాలని పట్టుదలతో ఉన్నాడు. టిడిపితో పొత్తు ఏర్పరచుకున్న పవన్ కళ్యాణ్ ఎక్కడ నుంచి పోటీ చేయాలన్న ఉద్దేశంతో 25 స్థానాలను కేటాయించాడు. టిడిపి బిజెపితో కలిసి ఎన్నికలకు వెళ్లాలి అన్నదే పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం. దీనికోసం బిజెపి వద్ద స్వయంగా పవన్ తమ ప్రతిపాదన కూడా రూపొందించాడు.

హైదరాబాద్ లో బీజేపీ నిర్వహించిన బీసీల ఆత్మగౌరవ సభ ద్వారా పవన్ బిజెపి దగ్గరైన విషయం తెలిసిందే. పొత్తుపై సరైన స్పష్టత రావడంతో తను పోటీ చేసే స్థానాలపైన ఫోకస్ పెట్టాడు అంతేకాదు సర్వే సంస్థలను కూడా రంగంలోకి దించాడు. పార్టీకి ఎక్కడ బలం ఉంటుందో అక్కడ నుంచి మాత్రమే జనసేన పోటీ చేయటానికి పవన్ కళ్యాణ్ నివేదికలు సిద్ధం చేస్తున్నాడు.

RAJADHANIVARTALU.COM
9440662699

Need content writers for news website
rajadhanivartalu.com
call us at

9440662699

## అమిత్ షాకు తప్పిన పెను ప్రమాదం

**రాజధాని వార్తలు:** కంద్ర హెూం మంత్రి అమిత్ షాకు తప్పిన పెను ప్రమాదం తప్పింది. రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచారంలో నగౌర్ జిల్లా ఆయన ప్రణాస్తున్న వాహనం విద్యుత్ తీగలకు తగిలింది. బిడియాడ్ గ్రామం నుంచి పర్బత్ సర్ గ్రామామానికి వెళుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది.



రెండు వైపులా షాపులు, ఇళ్లు ఉన్న ఇరుకైన వీధుల గుండా వెళ్తుండగా ఆయన ప్రచార రథం కరెంట్ తీగలను తాకింది. అలా తాకిన వెంటనే మంటలు చెలరేగాయి. ఆపై విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. వెంటనే అలర్ట్ అయిన అమిత్ షా వ్యక్తిగత సిబ్బంది వెనకాల వస్తున్న వాహనాలను ఆపివేశారు. అనంతరం అమిత్ షా మరో వాహనంలో వెళ్లి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలు అంటే మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మిజోరం ఎన్నికల షెడ్యూల్ ఖరారు చేసింది. ఇప్పటికే మిజోరాం ఎన్నికల ప్రక్రియ పూర్తైయింది. మరోవైపు చత్తీస్‌ఘడ్‌లో మొదటి విడత ఎన్నికల ప్రచారం జరగనుంది. తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 3న ఎన్నికల కౌంటింగ్ ఉంటుంది. ఒకే విడతలో తెలంగాణ ఎన్నికలు జరగనున్నాయి. గజెట్ నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలైంది. నామినేషన్స్ స్వీకరణ నవంబర్ 10న జరగనుండగా, పరిశీలన నవంబర్ 13న జరగనుంది. అలాగే నామినేషన్ల ఉపసంహరణ నవంబర్ 15న జరగనుంది.

## ఉగ్రవాద మాక్ డ్రిల్...

**ఉగ్రవాద మాక్ డ్రిల్...**
**మచిలీపట్నం భారత్ ఎలక్ట్రానిక్స్ పై టెర్రరిస్ట్ దాడి**
**ఆపరేషన్ చేస్తున్న ఆక్టోపస్ సిబ్బంది!!!**
**బందరు లో టెన్షన్ టెన్షన్...**
**బెల్ కంపెనీని చుట్టుముట్టిన ఆక్టోపస్ కమాండోలు**

మచిలీపట్నం మంగళవారం నలుగురు తీవ్రవాదులు బెల్ కంపెనీ దాడి చేయగా స్థానిక పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ అత్యున్నతమైన యుద్ధ నైపుణ్యం కలిగిన (యాంటీ టెర్రరిస్ట్) ఆక్టోపస్ కు సమాచారం అందించడం తో సంఘ విద్రోహ చర్యలను అణిచివేయగల సామర్థ్యం కలిగిన 54 మందితో రంగంలోకి దిగిన ఆక్టోపస్ సిబ్బంది బెల్ కంపెనీనీ చుట్టూ ముట్టారు. కమాండోలు, 1000 మీటర్లు దూరం లో ఉన్న టార్గెట్ ను స్లీన్ చేయగల స్నైపర్స్, ఆక్టోపస్ సిబ్బంది ఆపరేషన్ లో పాల్గొన్నారు అందరిలోనూ ఒకటే టెన్షన్.... ఎంతమంది టెర్రరిస్టులు బెల్ కంపెనీ అటాక్ చేశారు... టెర్రరిస్టులు దేనికోసం ఎటాక్ చేశారు. ఎంతో చాకచక్యంగా అక్టోపస్ సిబ్బంది టాక్ చేసిన టెర్రరిస్టులను ఆపరేషన్ నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్ చూస్తూ ప్రజలు బయట గుంపులు గుంపులు గా గుమిగూడారు.

ఆక్టోపస్ సిబ్బంది ఆపరేషన్ చేసిన సమయంలో బాంబు స్క్వాడ్ , డాగ్ స్క్వాడ్, అంబులెన్స్ సర్వీస్, ఫైర్ సిబ్బందిని ఉపయోగించి ఆపరేషన్ నిర్వహించారు.

ఉగ్ర వాదులు దాడి ప్రజ ఉత్కంఠ గా తిలకిస్తున్న సమయంలో ఓ పోలీసు ఉన్నతాధికారి టెంక్షన్ టెంక్షన్ చూస్తున్న ప్రజల వద్దకు వచ్చి ఆక్టోపస్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నారని తెలపడంతో బందరు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఆక్టోపస్ సిబ్బందిహాపలుచోట్ల ఆరు నెలలకు ఒకసారి( గతంలో గన్నవరం విమానాశ్రయం) మాక్ డ్రిల్ నిర్వహిస్తుంటారు. ప్రస్తుతం అడినల్ డీజీ ఆర్ కె మీనా ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ రామచంద్ర మూర్తి ఆధ్వర్యంలో ఆక్టోపస్ సిబ్బంది మచిలీపట్నం భారత్ ఎల్ట్రానిక్స్ లో నిర్వహించారు...ఈ ఉగ్రవాద మాక్ డ్రిల్‌హాలో పాల్గొన్న రెవెన్యూ ,మెడికల్, స్థానిక పోలీసులు, అగ్నిమాపక శాఖ, ఆక్టోపస్ అడిషనల్ ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు

మేనిఫెస్టోలో చెప్పకపోయినా కాపు సామాజిక వర్గాలకు మరింత మంచి జరగాలన్న తపన, తాపత్రయంతో...



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి

వరుసగా నాలుగో ఏడాది..
వైఎస్సార్ కాపు నేస్తం

రాష్ట్ర వ్యాప్తంగా కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన అర్హులైన 3,57,844 మంది పేద అక్కచెల్లెమ్మలకు రూ. 536.77 కోట్ల ఆర్థిక సాయాన్ని నేడే తూర్పు గోదావరి జిల్లా నిడదవోలులో బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

"వైఎస్సార్ కాపు నేస్తం" ద్వారా 45 నుండి 60 ఏళ్లలోపు ఉన్న కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు చెందిన పేద అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, వారికి మంచి జరగాలన్న తపనతో.. ఏటా రూ.15,000 చొప్పున 5 ఏళ్లలో మొత్తం రూ.75,000 ఆర్థిక సాయం అందిస్తున్న జగనన్న ప్రభుత్వం..

నేడు అందిస్తున్న రూ. 536.77 కోట్లతో కలిపి జగనన్న ప్రభుత్వం ఇప్పటివరకు అర్హులైన పేద కాపు అక్కచెల్లెమ్మలకు కేవలం "వైఎస్సార్ కాపు నేస్తం" ద్వారా అందించిన మొత్తం ఆర్థిక సాయం రూ. 2,029 కోట్లు.. ఒక్కో పేద కాపు అక్క చెల్లెమ్మకు నాలుగేళ్ళ కాలంలో అందించిన లబ్ధి అక్షరాలా రూ. 60,000..

గత ప్రభుత్వ హయాంలో
కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలకు వివిధ రూపాల్లో 5 ఏళ్లలో సగటున ఏడాదికి కనీసం రూ. 400 కోట్లు కూడా ఇవ్వని దుస్థితి..

కానీ, మన జగనన్న ప్రభుత్వం 52 నెలల్లోనే
వివిధ పథకాల ద్వారా 77,00,628 మంది కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల లబ్ధిదారులకు అనేక రెట్లు అధికంగా మొత్తం రూ. 39,247 కోట్ల (DBT + Non DBT) లబ్ధి చేకూర్చింది..

కాపుల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పింది..

కాపు సంక్షేమం
గత ప్రభుత్వం కాపు రిజర్వేషన్ల విషయంలో మోసం చేయడమే కాకుండా, సంవత్సరానికి రూ. 1,000 కోట్ల చొప్పున 5 సంవత్సరాలలో రూ.5,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఈ 5 సంవత్సరాలలో కేవలం రూ. 1,340 కోట్లు కేటాయించిన నేపథ్యంలో, మేము ప్రభుత్వంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్‌కు సం॥రానికి రూ. 2,000 కోట్లు చొప్పున 5 సంవత్సరాలకు కలిపి రూ. 10,000 కోట్లు కేటాయిస్తాం, ఖర్చు చేస్తాం..

..అని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట కన్నా మిన్నగా కాపుల సంక్షేమం కోసం ఇప్పటివరకు కేవలం నాలుగేళ్లలో రూ. 39,247 కోట్ల లబ్ధి చేకూర్చాం..

- ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా కాపుల బలోపేతం కోసం విశేష కృషి.. సామాజిక సమతుల్యత పాటిస్తూ కాపులకు ఒక డిప్యూటీ సి.ఎం తో సహా ఏకంగా 4 మంత్రి పదవులు కేటాయింపు..
- అన్ని నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల్లో కాపు వర్గాలకు తగు ప్రాధాన్యత..




తేడా గమనించండి..
కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాల సంక్షేమం కోసం వివిధ పథకాల ద్వారా అందించిన లబ్ధి...

| కాపుల సంక్షేమానికి మనందరి జగనన్న ప్రభుత్వం ఈ 52 నెలల పాలనలో.. పథకం పేరు | లబ్ధిదారులు | లబ్ధి (రూ. కోట్లలో) | కాపు కులాలకు గత ప్రభుత్వ 5 ఏళ్ల పాలనలో.. |
|---|---|---|---|
| **DBT (Direct Benefit Transfer)** | | | |
| వైఎస్సార్ ఆసరా | 7,16,734 | 2,083 | మాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టడంతో మహిళా సంఘాల నిర్వీర్యం.. |
| జగనన్న అమ్మ ఒడి | 4,04,583 | 2,248 | లేదు |
| జగనన్న చేదోడు | 18,019 | 52 | లేదు |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 4,33,909 | 655 | అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. అయినవారికే పరిహారం.. |
| రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 2,11,178 | 191 | ఆలస్యంగా ఏళ్ళతరబడి పెండింగ్‌తో.. అదీ కొందరికే సాయం.. |
| జగనన్న తోడు (వడ్డీ) | 1,79,686 | 7 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు.. రుణాలే లేవు, ఇక వడ్డీ చెల్లింపుల ఊసే లేదు.. |
| జగనన్న వసతి దీవెన | 2,08,064 | 387 | ఇచ్చినవే అరకొర ఫీజులు.. అవీ ఏళ్ల తరబడి పెండింగులు.. |
| జగనన్న విద్యా దీవెన | 2,29,030 | 1,192 | |
| వైఎస్సార్ కాపు నేస్తం | 3,57,844 | 2,029 | లేదు |
| వైఎస్సార్ మత్స్యకార భరోసా | 1,335 | 2 | చాలీచాలని సాయం.. అదీ బకాయిలు పెడుతూ |
| వైఎస్సార్ నేతన్న నేస్తం | 2,577 | 35 | లేదు |
| వైఎస్సార్ పెన్షన్ కానుక | 7,19,845 | 7,734 | కోటాలు, కోతలతో వీలైనంతమందికి ఎగ్గొడుతూ.. తమవారికే సాయం.. |
| వైఎస్సార్ రైతు భరోసా | 7,85,700 | 4,383 | లేదు |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు | 5,52,662 | 105 | ఎప్పుడైనా ఇచ్చే అరకొర సాయం.. |
| వైఎస్సార్ సున్నా వడ్డీ (SHGs) | 8,77,589 | 437 | 2016-17కే స్కీముకు స్వస్తి.. అప్పటికి ఇచ్చింది అతి స్వల్పం.. అప్పుల్లో డ్వాక్రా సంఘాలు.. |
| వైఎస్సార్ వాహన మిత్ర | 29,957 | 84 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్య ఆసరా | 28,638 | 45 | లేదు |
| డా॥ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ | 1,33,925 | 465 | అరకొర సాయం.. అదీ ఆసుపత్రులకు బకాయిలు పెడుతూ.. అతి తక్కువ ప్రొసీజర్లకే వర్తింపు |
| వైఎస్సార్ బీమా | 8,151 | 143 | అస్మదీయులకే లబ్ధి |
| జగనన్న విదేశీ విద్యా దీవెన | 51 | 14 | ఇచ్చిందే అరకొర, అదీ కొందరికే..! ఎంపిక ప్రక్రియలో అవినీతి, సిఫార్సులకే పెద్దపీట.. |
| అగ్రిగోల్డ్ | 24,617 | 21 | ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా లక్షలాది మందిని గాలికి వదిలేసిన వైనం.. |
| తెల్ల రేషన్ కార్డుదార్లకు ప్రత్యేక కోవిడ్ సాయం | 2,12,101 | 21 | వర్తించదు |
| DBT మొత్తం | 61,36,195 | 22,333 | |
| **Non - DBT** | | | |
| జగనన్న తోడు (రుణాలు) | 1,79,686 | 361 | చిరు వ్యాపారులను ఆదుకునే పథకమే లేదు |
| జగనన్న గోరు ముద్ద | 4,02,076 | 376 | నాసిరకం ఆహారం.. ఉడికీ ఉడకని అన్నం, రుచీపచీ లేని కూరలు.. బకాయిలు |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ | 1,50,800 | 229 | నామమాత్రంగా పౌష్టికాహారం.. అదీ కొందరికే పరిమితం |
| జగనన్న విద్యా కానుక | 4,05,450 | 203 | అరకొరగా కొద్దిమందికే.. అదీ బడులు తెరిచిన 6-7 నెలలకు.. |
| వైఎస్సార్ - జగనన్న ఇళ్ల పట్టాలు (ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఇళ్ళు) | 2,46,080 ఒక్కో ఇంటి స్థలం విలువ కనీసం రూ.5 లక్షలు | 12,304 | లేదు |
| 8వ తరగతి చదువుతున్న పిల్లలకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌ల పంపిణీ | 45,105 | 60 | లేదు |
| హౌసింగ్ | 1,35,236 | 3,381 | అతికొద్ది మందికే.. |
| Non - DBT మొత్తం | 15,64,433 | 16,914 | |
| మొత్తం (DBT + Non - DBT) | 77,00,628 | 39,247 | |

శ్రీ. అడపా శేషగిరి, చైర్మన్, కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్

S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan